సాక్షి
పశ్చిమగోదావరి
శుక్రవారం । 2 । ఫిబ్రవరి । 2024



తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ముప్పు
తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు పెను ముప్పు తప్పింది. ఉంగుటూరు వద్ద రైల్వే గేటులో ట్రాక్టర్ నిలిచిపోవడంతో సిబ్బంది వెంటనే అప్రమత్తమై ప్రమాదం తప్పించారు. IIలో ▸



'సిద్ధం' సభకు పటిష్ట భద్రత
సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల మూడో తేదీన హాజరుకానున్న 'సిద్ధం' బహిరంగ సభకు పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నామని ఎస్పీ మేరీప్రశాంతి చెప్పారు. IIలో ▸



బంగారం కేసులో 10 మంది అరెస్ట్
బంగారం అక్రమ రవాణా కేసులో పోలీసులు 10 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 6 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. IIలో ▸

న్యూస్‌రీల్

కోడ్ వచ్చేవరకూ ఓటర్ల మార్పులుంటాయ్ : కలెక్టర్

భీమవరం (ప్రకాశంచౌక్): ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చే వరకు చేర్పులకు, తొలగింపులకు అవకాశం ఉటుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం రాత్రి స్థానిక కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఒకే కుటుంబం నుంచి వేర్వేరు పోలింగ్ స్టేషన్లలో ఓటు కలిగిన వారివి తిరిగి పరిశీలించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. స్థానికంగా నివాసం ఉండే వారందరికీ ఓటు హక్కు తప్పనిసరిగా కల్పించడమే ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్స్ బాధ్యత ఎన్నికల విధులలో చాలా కీలకమైనదని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో వారు ఎక్కువగా బాధ్యతగా మెలగాల్సి ఉంటుందని చెప్పారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్వో బి.శివన్నారాయణరెడ్డి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వై.దుర్గా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం డీఎస్పీగా నారాయణస్వామిరెడ్డి


వి.నారాయణస్వామి రెడ్డి

భీమవరం: భీమవరం డీఎస్పీగా వి.నారాయణస్వామిరెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా ఒంగోలు డీఎస్పీగా పనిచేస్తున్న నారాయణస్వామిరెడ్డిని భీమవరం బదిలీ చేయగా, ఇక్కడ పనిచేస్తున్న బండారు శ్రీనాథ్‌ను కుప్పంకు బదిలీ చేశారు.

మరో ఐదుగురు బీఎల్‌వోల సస్పెన్షన్

భీమవరం (ప్రకాశంచౌక్): ఓటర్ల జాబితాల తప్పొప్పుల సవరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐదుగురు బీఎల్‌వోలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై పూర్తి విచారణకు ఆదేశించారు. సస్పెండ్ అయినవారిలో భీమవరం నియోజకవర్గం పీఎస్ నంబర్–72 వెల్ఫేర్ సెక్రెటరీ జె.చంటి, పీఎస్ నంబర్–165 వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సెక్రటరీ కె.నాగ వెంకట తేజ, పాలకొల్లు నియోజకవర్గం పీఎస్ నంబర్–154 తిల్లపూడి వీఆర్వో ఏవీఎస్ సుబ్రహ్మణ్యం, నర్సాపురం నియోజకవర్గం పీఎస్ నంబర్–30 ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్ బి.అనిత, ఉండి నియోజకవర్గం పీఎస్ నంబర్–23 వెల్ఫేర్ అసిస్టెంట్ కేవీవీ సత్యనారాయణ ఉన్నారు. ఇదే విషయమై గత నెల 29న ఇద్దరు బీఎల్‌వోలు సస్పెండయ్యారు.

పంచాయతీలకు నిధులు విడుదల


జీవీకే మల్లిఖార్జునరావు, జిల్లా పంచాయతీ అధికారి

భీమవరం (ప్రకాశంచౌక్) : పంచాయతీలకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు మంజూరైనట్టు జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లిఖార్జునరావు గురువారం తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మొదటి విడతలో జిల్లాకు రూ.12,32,93,186 రాగా, ఇప్పటివరకు రూ.10,75,09,426 ఖర్చు చేసినట్టు చెప్పారు. రెండో విడతగా జిల్లాకు టైడ్, అన్‌టైడ్ నిధులు రూ.24,48,83,705 మంజూరయ్యాయని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీల్లో రోడ్లు, డ్రెయిన్లు, వీధి లైట్లు, మంచినీటి సరఫరా తదితర మౌలిక వసతుల పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు తెలిపారు.

మెగా డీఎస్సీ అభినందనీయం

జాతీయ దళిత జేఏసీ చైర్మన్ పెరికె


పెరికే వరప్రసాదరావు

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన చేపట్టిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో 6100 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహణకు ఆమోదం తెలపటంపై జాతీయ దళిత జేఏసీ చైర్మన్ పెరికే వరప్రసాదరావు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని క్రిస్టియన్ ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

విద్యలో విప్లవాత్మక మార్పులు: ఏపీలో ప్రభుత్వ రంగ విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, పేద వర్గాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయి వన్నె తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకే దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశపెట్టడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలకు మేలు జరుగుతుందని తెలిపారు. రాబోయే భవిష్యత్తులో వారు ప్రపంచంతో పోటీపడే స్థాయికి చేరతారని పేర్కొన్నారు. ఇంగ్లిష్ మీడియం విద్యపై చంద్రబాబు, ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలే తిప్పికొడతారని తెలిపారు.

సిద్ధంకు సర్వసన్నద్ధం

- 110 ఎకరాల ప్రాంగణంలో బహిరంగ సభ
- తుది దశకు చేరుకున్న బహిరంగ సభ ఏర్పాటు పనులు
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కారుమూరి, ఎమ్మెల్యేలు
- 50 నియోజకవర్గాల ఇన్‌చార్జిలకు రూట్‌మ్యాప్ పంపిన పోలీసులు
- 7 ప్రాంతాల్లో 150 ఎకరాల్లో పార్కింగ్ స్థలాలు
- ఉమ్మడి పశ్చిమలో నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు
- 3న దెందులూరుకు ముఖ్యమంత్రి షెడ్యూల్ ఖరారు



సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రి కారుమూరి, ఎమ్మెల్యేలు అబ్బయ్యచౌదరి, వాసుబాబు : సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

సాక్షి ప్రతినిధి, ఏలూరు : 'సిద్ధం' బహిరంగ సభకు సర్వం సన్నద్ధమైంది. లక్షలాది మంది క్యాడర్ రాకను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మంచినీటి వసతి, వైద్య సదుపాయాలతో పాటు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పక్కాగా చర్యలు చేపడుతున్నారు. జిల్లా చరిత్రలో అత్యంత భారీ బహిరంగ సభగా దీన్ని నిర్వహించేలా పార్టీ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆ మేరకు సన్నాహాలు చేస్తోంది. మరోవైపు మూడో తేదీన జరిగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభలో ముఖ్యమంత్రి పాల్గొననున్న క్రమంలో ఆయన షెడ్యూల్ ఖరారైంది. గురువారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు ఏర్పాట్లు పరిశీలించారు. ఏలూరు ఆటోనగర్, దెందులూరు సమీపంలోని సహారా గ్రౌండ్స్‌లో 'సిద్ధం' సభ జరగనుంది. ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మొత్తం 50 నియోజకవర్గాల నుంచి లక్షల సంఖ్యలో పార్టీ క్యాడర్, ప్రజలు తరలిరానున్నారు. దీంతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలతో పాటు 50 నియోజకవర్గాల్లో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర మంత్రులు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, నూతనంగా కొన్ని నియోజకవర్గాలకు ప్రకటించిన అభ్యర్థులు అందరూ పూర్తిస్థాయిలో హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లు భారీగా నిర్వహిస్తున్నారు.

'ఫ్యాన్' ఆకారంలో భారీ వాక్‌వే : సభా వేదిక నిర్మాణం తుది దశకు చేరుకుంది. వేదిక ముందు భాగంలో పార్టీ ఎన్నికల గుర్తు 'ఫ్యాన్' ఆకారంలో భారీ వాక్‌వేను ఏర్పాటు చేశారు. సభలో ప్రసంగించిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాక్‌వే ద్వారా పార్టీ క్యాడర్ దగ్గరకు వెళ్లి అందరినీ ప్రత్యేకంగా పలకరించడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. ఇంకోవైపు సీఎం భద్రతను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. 110 ఎకరాల బహిరంగ సభ, వేదికతో పాటు పదుల సంఖ్యలో గ్యాలరీలు నిర్మించారు. నియోజకవర్గాల వారీగా వచ్చేవారందరినీ గ్యాలరీలకు చేరుకునేలా సూచనలు చేసి బోర్డులను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణానికి వెనుక భాగంలో హెలీప్యాడ్‌ను సిద్ధం చేశారు.

సీఎం పర్యటన ఇలా...

- 3వ తేదీ మధ్యాహ్నం 3.20 గంటలకు దెందులూరులోని హెలీప్యాడ్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుకుంటారు.
- 3.25 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 3.30 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకుంటారు.
- 3.30 గంటల నుంచి 4.45 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.
- 4.50 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 4.55 గంటలకు హెలీప్యాడ్‌కు చేరుకుంటారు.
- 5 గంటలకు దెందులూరు హెలీప్యాడ్ నుంచి తాడేపల్లికి తిరుగు పయనమవుతారు.

జాతీయ రహదారిపై ట్రాఫిక్ డైవర్షన్

సీఎం సభకు లక్షల సంఖ్యలో ప్రజలు రానున్న క్రమంలో మూడువేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ తెలిపారు. మూడు వేల నుంచి నాలుగు వేలకు పైగా వాహనాలు 50 నియోజకవర్గాల నుంచి వచ్చే అవకాశం ఉండటంతో జాతీయ రహదారిపై ఇబ్బంది లేకుండా లారీ ఓనర్స్ అసోసియేషన్ వారికి ముందస్తుగా సమాచారం ఇచ్చి 100 కిలోమీటర్ల ముందే భారీ వాహనాలను ట్రాఫిక్ మళ్లింపు చేసి 50 నియోజకవర్గాల ఇన్‌చార్జులకు రూట్ మ్యాప్ పంపామని, ప్రతి పార్కింగ్ ప్రాంతంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వైజాగ్ నుంచి విజయవాడ, చెన్నై వైపు వెళ్లే వాహనాలు, వైజాగ్ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు, నెల్లూరు నుంచి వైజాగ్ వచ్చే వాహనాలు, హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లే భారీ వాహనాలకు డైవర్షన్ చేశామన్నారు.

175 స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ
విజయం ఖాయం

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ 175 అసెంబ్లీ స్థానాల్లోనూ విజయం సాధించడం తథ్యమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. ఆ మేరకు పార్టీ పక్కా ప్రణాళికలు రూపొందించిందని ఆయన చెప్పారు. దానికి అనుగుణంగా పార్టీ శ్రేణులంతా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సమర శంఖారావం పూరిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల మూడున ఏలూరులో నిర్వహించనున్న సిద్ధం సభ విజయవంతానికి సంబంధించి స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు ఘంటా ప్రసాదరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే ఉత్తరాంధ్రలో నిర్వహించిన సిద్ధం భారీ బహిరంగ సభకు జనం ఉప్పెనలా లక్షల్లో తరలివచ్చారన్నారు. పార్టీ అధినేత శ్రేణులను ఉత్తేజపరిచేవిధంగా చక్కని సందేశం ఇచ్చారన్నారు. ఏలూరు సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి, ప్రతి వార్డు నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు తరలిరావాలన్నారు. దీనికోసం అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామన్నారు. పార్టీ నాయకుడు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తున్న గూడెం నియోజకవర్గం నుంచి విశేషమైన స్పందన కనిపిస్తోందని, అంచనాలకు మించి సిద్ధం సభకు తరలిరావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సిద్ధం సభను విజయవంతం చేయడం ద్వారా ప్రతిపక్ష పార్టీల వెన్నులో వణుకు పుట్టించడంతో పాటు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం అని ఢంకా భజాయించి చాటి చెప్పాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల ఆంజనేయులు, యూత్ లీడర్ కొట్టు విశాల్ పాల్గొన్నారు.

రంచన్‌గా.. పింఛన్

సాక్షి, భీమవరం: ఫిబ్రవరి నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒకటో తేదీన అయిన గురువారం తెల్లవారుజాము నుంచే వలంటీర్లు ప్రారంభించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ల సొమ్ము అందజేశారు. ఉదయం ఆరు గంటల సమయానికే జిల్లాలో 10 శాతం మంది లబ్ధిదారులకు వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేశారు. తొమ్మిది గంటల సమయానికి 33 శాతం మందికి, 10 గంటలకు 46 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటకు 67 శాతం, మూడు గంటల సమయానికి 72 శాతం, ఐదు గంటల సమయానికి 80 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఉదయం పనుల్లోకి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చిన వారికి రాత్రి సమయంలో పంపిణీ చేశారు. మిగిలిన లబ్ధిదారులు వివిధ కారణాలతో స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో వారికి పింఛన్లు అందజేయలేకపోయారు. లబ్ధిదారులు అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుంటే మానవతా దృక్పథంతో వలంటీర్లు వారి చెంతకు వెళ్లి మరీ పింఛన్ సాయం అందిస్తున్నారు. జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులు 2,36,722 మందికి గాను ప్రభుత్వం రూ.69.47 కోట్ల సాయం అందిస్తోంది. 535 సచివాలయాల పరిధిలోని 9,260 మంది వలంటీర్లు పింఛన్ల పంపిణీలో నిమగ్నమవుతున్నారు.


యండగండిలో దివ్యాంగురాలు కౌసల్యమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ మరియమ్మ

చింతమనేనికి చరమగీతం తప్పదు

- సీఎం బహిరంగ సభకు ఆటంకాలు సృష్టిస్తారా?
- మంత్రి కారుమూరి తీవ్ర ఆగ్రహం


మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు కొఠారు, పుప్పాల

దెందులూరు: చింతమనేని ప్రభాకర్‌కు ప్రజలు చరమగీతం పాడతారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే దాడులు, దౌర్జన్యాలు, దూషణలు, కోడిపందేలు, పేకాట తట్టుకోలేక మూలన కూర్చోబెట్టారని, అయినా చింతమనేనిలో మార్పు రాలేదని ఆయన మండిపడ్డారు. గురువారం దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో 'సిద్ధం' బహిరంగ సభ వద్ద సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబులతో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఇరిగేషన్ తదితర అన్ని అనుమతులు తీసుకుని నిబంధనల ప్రకారం నగదు చెల్లించి సభకు కావాల్సిన మేరువ చేస్తుంటే తాగుబోతులు.. రౌడీలు.. అల్లరి మూకలతో చింతమనేని దౌర్జన్యం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక చోట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు బహిరంగ సభలు పెడుతున్నారని, తాము ఎక్కడైనా ఆటంకం పరిచామా అని నిలదీశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాంతితో జీవించాలని పదే పదే చెబుతారన్నారు. తాము కూడా దాడులకు, దౌర్జన్యాలకు దిగితే చింతమనేని అండ్ కో, టీడీపీ నాయకుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

రాష్ట్రమంతటా ఒకే నినాదం.. సిద్ధం..
దెందులూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి ఒకే నినాదం మేము 'సిద్ధం' అని వినిపిస్తోందన్నారు. జగనన్నను ముఖ్యమంత్రి పీఠంలో రెండోసారి కూర్చోపెట్టేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకపక్షంగా ఉన్నారన్నారు. చింతమనేని చిల్లర వేషాలతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, అబ్బయ్యచౌదరి అంటే సాఫ్ట్‌గా ఉంటారని అనుకుంటే పొరపాటని హెచ్చరించారు. తమ కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసునని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ వైఎస్ జగన్‌ని గెలిపించుకునేందుకు తాము సైతం సిద్ధమని ప్రజలు అంటున్నారన్నారు. 2019 ఎన్నికల్లో 51 శాతం ఓట్లతో 151 సీట్లు ఇచ్చిన క్యాడర్ నేడు 175 సీట్లు ఇచ్చేందుకు తరలిరాబోతున్నారన్నారు.

ఆసరా అందించి.. బాసటగా నిలిచి..


పెనుగొండ : తూర్పుపాలెంలో వైఎస్సార్ ఆసరా.. మనసారా హాజరైన మహిళలు


నరసాపురం రూరల్ : చామకూరిపాలెంలో సభకు హాజరైన మహిళలు

ద్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆసరా పథకం కింద రుణమాఫీ చివరిదైన నాలుగో విడత నిధులు విడుదల చేయడంతో లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాలు సంబరంలా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో ద్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. గురువారం ఆచంట నియోజకవర్గంలోని తూర్పుపాలెంలో, నరసాపురం నియోజకవర్గంలోని చామకూరిపాలెంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.
– పెనుగొండ, నరసాపురం రూరల్


ప్రతి సంక్షేమ పథకం లబ్ధి మహిళల ఖాతాల్లో జమ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ సగభాగం మహిళలకే అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది.
– చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఆచంట ఎమ్మెల్యే
(తూర్పుపాలెంలో గురువారం జరిగిన ఆసరా కార్యక్రమంలో)


పెనుగొండ : తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం పండుగలా సాగుతోంది. ఇచ్చిన హామీలను మరువకుండా నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు దేశంలో వైఎస్ జగన్ ఒక్కరే.
– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే, నరసాపురం
(చామకూరిపాలెంలో గురువారం జరిగిన ఆసరా కార్యక్రమంలో)


నరసాపురం రూరల్: చామకూరిపాలెంలో ఆసరా చెక్కును అందిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

కుటుంబ అవసరాలకు ఆసరా




వైఎస్సార్ ఆసరా కుటుంబ అవసరాలకు ఆసరాగా నిలిచింది. నాలుగు విడతల్లో రూ.52 వేల రుణమాఫీ నగదు జమ అయింది. ఆర్థిక పరిస్థితులు బాగోలేని సమయంలో ఈ సొమ్ము ఎంతో ఉపయోగపడింది
– బండి త్రివేణి, ఆచంట కోనపోతు గుంట

చదువుకు ఉపయోగపడ్డాయి



డ్వాక్రా రుణమాఫీ పిల్లల చదువుకు ఉపయోగపడ్డాయి. నాలుగు విడతల్లో రూ.30 వేల నగదు ఖాతాల్లో జమ అయింది. పిల్లల చదువుకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.
– లూటుకుర్తి వెంకటలక్ష్మి, తూర్పుపాలెం

భర్త, కొడుకు చనిపోవడంతో



భర్త, కొడుకు చనిపోవడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన వైఎస్సార్ ఆసరా సొమ్ము జీవితానికి అండగా నిలిచింది. ఎన్నో కష్టాల్లో ఆసరా సొమ్ము ఉపయోగపడింది. రూ.44 వేలు రుణమాఫీ నగదు జమైంది.
– కదలి రామలక్ష్మి, తూర్పుపాలెం

క్లుప్తంగా

రేషన్ దుకాణాల తనిఖీ



రేషన్ పంపిణీ వాహనాన్ని తనిఖీ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

నూజివీడు : పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను విజిలెన్స్ ఏలూరు జిల్లాకు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ పీ శివరామకృష్ణ, ఎస్సై సీహెచ్ రంజిత్‌కుమార్, తహసీల్దార్ కన్యాకుమారి, ఆర్ఐ అశోక్, వీఆర్వోలు, సిబ్బంది కలిసి స్టేషన్‌తోటలోని మూడు, ఎనిమిది నెంబర్ల రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. రెండు దుకాణాలకు కలిపి 5 టన్నుల రేషన్ బియ్యం తక్కువ ఉన్నట్లు గుర్తించారు. ఈ బియ్యాన్ని ఆగిరిపల్లికి చెందిన సోలా రాము అనే వ్యాపారికి విక్రయించినట్లు విజిలెన్స్ విచారణలో తేలింది. దీంతో రేషన్ డీలర్లపై 6(ఏ), 7(1) ఈసీ యాక్ట్ కేసులను నమోదు చేశారు. అలాగే గాంధీనగర్‌లోని ఒకటో షాపును తనిఖీ చేయగా అక్కడ 19 క్వింటాళ్ల రేషన్ బియ్యం తక్కువగా ఉండటంతో డీలర్‌పై 6(ఏ) కేసు నమోదు చేశారు. స్టేషన్‌తోట ప్రాంతానికి చెందిన రేషన్ వాహనంలో కూడా స్టాకు తేడా ఉండటంతో వాహన నిర్వాహకుడిపైన 6(ఏ) కేసు నమోదు చేశారు.

ఏలూరు వెళ్లి మరీ..



ఏలూరు ఆశ్రం ఆస్పత్రిలో వృద్ధుడికి పింఛను అందిస్తున్న వలంటీరు సత్యవతి

తణుకు అర్బన్: తణుకు 31వ వార్డుకు చెందిన తాటోలు సుబ్రహ్మణ్యం వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారు. అనారోగ్యంతో బాధపడుతూ ఏలూరు ఆశ్రం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వార్డు వలంటీరు పైలి సత్యవతి వృద్ధాప్య పింఛన్‌ను గురువారం ఏలూరు వెళ్లి అందజేసింది. సీఎం జగన్ పాలనలో ఠంచన్‌గా పింఛను అందిస్తున్నారని లబ్ధిదారు కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షేమ శకం



ప్రాణాల్ని కాపాడారు



“ గుండె నొప్పితో బాధపడుతూ వైద్యులను సంప్రదించాను. నా గుండెకు రంధ్రం పడింది. స్టంట్ వేయాలన్నారు ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వైద్యులు. పేదరికంలో ఉన్న మేము అంత డబ్బు ఎలా తేవాలో అర్థం కాలేదు. మాకు వస్తున్న వృద్ధాప్య పింఛన్ రూ.3 వేలతోనే బతుకు బండి లాగిస్తున్నాం. ఆ స్థితిలో మాకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేసేలా ఏఎన్ఎం కౌసల్య కృషి చేశారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.65 వేలకు పైగా వెచ్చించి స్టంట్ వేశారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, నాతో వచ్చిన నా భార్యకు కూడా ప్రభుత్వమే భోజన వసతి కల్పించింది. నా ప్రాణాలు కాపాడిన జగన్ జీవిత కాలం సీఎంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయన రుణం తీర్చుకోలేము.

– వానపల్లి తాతారావు, దినకాపవరం, ఆకివీడు మండలం

కిరాణా కొట్టు పెట్టుకున్నాను



వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మా డ్వాక్రా గ్రూపునకు రూ.2.44 లక్షలు రుణ మాఫీ అయ్యింది. ఒకొక్కరికి రూ.6100 చొప్పున నాలుగు విడతలుగా రుణమాఫీ సొమ్ములు అందాయి. నాకు వితంతు పింఛను ద్వారా ప్రతి నెలా రూ.3 వేలు, చేయూత పథకం ద్వారా రూ.18,750 రావడంతో మా ఇంటి వద్ద కిరాణా కొట్టు పెట్టుకుని గౌరవంగా జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు వ్యాపారం కోసం అధిక వడ్డీలకు డబ్బులు తీసుకోవాల్సిన అవసరం లేదు.

– ముప్పిరి సుందరమ్మ, సీతారాంపురం సౌత్, నరసాపురం మండలం

కుటుంబ పోషణకు చేదోడుగా..



మా అమ్మాయికి అమ్మ ఒడి పథకంతో పాటు నాకు రైతు భరోసా సొమ్ములు వస్తున్నాయి. అలాగే నాలుగు విడతలుగా రూ.10,500 చొప్పున రుణమాఫీ అందింది. ఈ పథకాలతో వచ్చిన డబ్బుల ద్వారా కుటుంబ పోషణకు నా భర్తకు చేదోడుగా ఉంటున్నాయి. పేదల ఆర్థికాభివృద్ధి కోసం జగన్ చేస్తున్న కృషి మరువలేం. అన్నలా ఆదరిస్తున్న ఆయనకు అండగా ఉంటాం.


– ఆకుల సరస్వతి, రుస్తుంబాద, నరసాపురం మండలం. ”

సిద్ధం సభకు పటిష్ట భద్రత

- భారీ వాహనాల ట్రాఫిక్ మళ్లింపు
- శనివారం ఉదయం నుంచి ట్రాఫిక్ ఆంక్షలు
- ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతి



ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మేరీప్రశాంతి



ట్రాఫిక్ మళ్లింపు రూట్ మ్యాప్

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల మూడో తేదీన హాజరుకానున్న ‘సిద్ధం’ బహిరంగ సభకు పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నామని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతి చెప్పారు. గురువారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. దెందులూరు నియోజకవర్గంలోని ఆశ్రం జంక్షన్ సమీపంలో ఏలూరు జాతీయ రహదారిపై గల సహారా గ్రౌండ్స్‌లో ఈ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో బహిరంగ సభకు ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టినట్టు చెప్పారు. శనివారం మధ్యాహ్నం చేపట్టే ఈ సభకు లక్షలాదిగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. వాహనాదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ముందుగానే వారికి ట్రాఫిక్ మళ్లింపు వివరాలను అందిస్తున్నామని, ప్రజలు గమనించాలని కోరారు.

వైజాగ్ వైపు నుంచి విజయవాడ, చెన్నై వెళ్లే వాహనాల మళ్లింపు ఇలా

- కత్తిపూడి జంక్షన్ వద్ద వాహనాల మళ్లింపు. గొల్లప్రోలు- కాకినాడ- అమలాపురం- చించినాడ బ్రిడ్జి- నర్సాపురం- మొగల్తూరు- మచిలీపట్నం మీదుగా అవి వెళ్లాల్సి ఉంటుంది.
- పెరవలి/ సిద్ధాంతం వద్ద మళ్లించే వాహనాలు.. పెనుగొండ- పాలకొల్లు- నర్సాపురం- మొగల్తూరు మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- తాడేపల్లిగూడెం/ తణుకు మీదుగా మళ్లించే వాహనాలు.. భీమవరం-నర్సాపురం- మొగల్తూరు- లోసరి వంతెన మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.

వైజాగ్ వైపు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాల మళ్లింపు ఇలా

- దేవరపల్లి వద్ద మళ్లించే వాహనాలు.. దేవరపల్లి- గోపాలపురం- కొయ్యలగూడెం- జంగారెడ్డిగూడెం- జీలుగుమిల్లి- అశ్వారావుపేట- సత్తుపల్లి- ఖమ్మం మీదుగా సూర్యారావుపేట మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.
- తాడేపల్లిగూడెం నుంచి మళ్లించే వాహనాలు.. నల్లజర్ల- కొయ్యలగూడెం- జంగారెడ్డిగూడెం- జీలుగుమిల్లి మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.
- నారాయణపురం వద్ద మళ్లించే వాహనాలు.. దూబచర్ల- భీమడోలు- ద్వారకాతిరుమల-కామవరపుకోట- జంగారెడ్డిగూడెం మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.

నెల్లూరు నుంచి వైజాగ్ వైపు వెళ్లే వాహనాల మళ్లింపు ఇలా

- ఒంగోలు వద్ద మళ్లించే వాహనాలు.. తోవగుంట- బాపట్ల- చీరాల- రేపల్లె- అవనిగడ్డ-మచిలీపట్నం- చించినాడ- రాజోలు- అమలాపురం- కాకినాడ మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.
- ఎనికేపాడు వద్ద మళ్లించే వాహనాలు.. 100 అడుగుల రోడ్డు- మచిలీపట్నం హైవే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.
- హనుమాన్‌జంక్షన్ వద్ద మళ్లించే వాహనాలు.. నూజివీడు-రామన్నపేట అడ్డరోడ్డు- ధర్మాజీగూడెం- చింతలపూడి మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.

హైదరాబాద్ నుంచి వైజాగ్‌కు వెళ్లే వాహనాల మళ్లింపు ఇలా

- సూర్యారావుపేట వద్ద మళ్లించే వాహనాలు.. ఖమ్మం- వైరా- సత్తుపల్లి- అశ్వారావుపేట- జంగారెడ్డిగూడెం- దేవరపల్లి మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.
- చిల్లకల్లు వద్ద మళ్లించే వాహనాలు.. బొనకల్లు- వైరా - సత్తుపల్లి- అశ్వారావుపేట- జంగారెడ్డిగూడెం- దేవరపల్లి మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.
- ఇబ్రహీంపట్నం మార్గంలో మళ్లించే వాహనాలు.. మైలవరం-తిరువూరు- వీఏఎంబంజారా- సత్తుపల్లి- జంగారెడ్డిగూడెం- దేవరపల్లి మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.



రామచంద్రరావును వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ నాయకులు

వైఎస్సార్ సీపీలో చేరిక

నరసాపురం రూరల్: మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు మెంబరు ముద్దాల రామచంద్రరావు గురువారం వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ సీనియర్ నాయకుడు పీడీ రాజు, మాజీ జెడ్పీటీసీ చాగంటి సత్యనారాయణల సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. జనసేన సానుభూతి పరుడిగా ఉన్న రామచంద్రరావు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనపై ఆసక్తితో వైఎస్సార్ సీపీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మత్తేసువర్ణరాజు, మద్దుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు తాడేపల్లిగూడెంలో వాడపల్లి వెంకన్న కల్యాణం



వాడపల్లి వెంకన్న కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం (టీఓసీ): దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్ నిర్వహణలో తాడేపల్లిగూడెంలో జరుగుతున్న ధర్మ ప్రచార మహోత్సవాలలో భాగంగా ఈనెల 3వ తేదీన పట్టణంలోని బలుసులమ్మ అమ్మవారి ఆలయం వద్ద వాడపల్లి వెంకన్న ఏడు ప్రదక్షిణలు, కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ఆలయం వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. శనివారం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు బలుసులమ్మ గుడి ఆవరణలో వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం జరుగుతుందని ఆయన చెప్పారు. స్వామి వారిని పల్లకిలో ఉంచి భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి శనివారం వేలాది మంది భక్తులు వాడపల్లి వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుంటారని, ఏడు వారాలు ఆ స్వామిని దర్శించి ఏడు ప్రదక్షిణలు చేస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం అన్నారు. దీనిలో భాగంగానే పట్టణంలో స్వామివారి కల్యాణం, ఏడు ప్రదక్షిణల కోసం ఏర్పాట్లు చేశామని చెప్పారు. దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, వట్టిప్రోలు రాము, గార్లపాటి వీరకుమార్, వాడపల్లి దేవస్థానం ఈఓ సత్యనారాయణరాజు, ఆర్అండ్‌బీ డీఈ కోటేశ్వరరావు, టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆర్.ఓ.సి.నెం.12(1744588)/2019/డి.పి. తేది: 31.01.2024

భీమవరం పురపాలక సంఘం

భీమవరం పురపాలక సంఘం పట్టణ పంధి పురపాలక సంఘములో షార్టు టెండరు నోటీసు నెం.16(1-20)/BHI / జనరల్/2023-24/E1/E2 లోని జనరల్ ఫండ్స్ నుండి 12 పనులకు సంబంధించి రూ.139.97 లక్షలకు గాను, 15వ ఆర్థిక సంఘం నిధులతో 5 పనులకు గాను రూ.221.96 లక్షలు, ఎస్‌పిఎస్ నిధులతో 1 పనికి రూ.4.98 లక్షలు మరియు NUHM ఏపిహెచ్ఎస్ఎస్‌డి నిధులతో 1 పనికి గాను రూ.5.00 లక్షలు ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్.నెం.94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వో.ల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నది మిగిలిన వివరములు ఇ ప్రొక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు, భీమవరం పురపాలక సంఘం, ప.గో.జిల్లా (సెల్ : 9849909540, 9849906543) వారిని సంప్రదించగలరు.

కమీషనరు,
భీమవరం పురపాలక సంఘం

ఆర్చరీ పోటీల్లో శరణ్యకు పతకాల పంట



ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఆర్చరీ పోటీల్లో రజత పతకం సాధించిన శరణ్య

భీమవరం : జనవరి 25వ తేదీ నుంచి చెన్నైలో నిర్వహించిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఆర్చరీ కాంపౌండ్ కేటగిరిలో మిక్సిడ్ టీమ్ విభాగంలో భీమవరం పట్టణానికి చెందిన కెంగం శరణ్య సత్తా చాటి రజత పతకం సాధించింది. స్థానికంగా తిరుమల విద్యాసంస్థల్లో ఇంటర్మీయెట్ విద్యనభ్యసిస్తున్న శరణ్య డిసెంబర్‌లో గుజరాత్ రాష్ట్రంలోని నడియాడ్‌లో నిర్వహించిన అండర్ - 17 స్కూల్ గేమ్స్ నేషనల్స్‌లో రజత పతకం సాధించింది. అలాగే 2022లో అక్టోబర్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన 36వ నేషనల్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్, డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన అండర్ - 17 సీబీఎస్ఈ సౌత్‌జోన్ స్కూల్ గేమ్స్‌లో వ్యక్తిగతంగా సిల్వర్ మెడల్‌తోపాటు టీమ్‌లో బంగారు పతకం సాధించింది. అంతేగాకుండా పాండిచ్చేరిలో జరిగిన నేషనల్ స్కూల్ గేమ్స్‌లో బంగారు పతకం, 2023లో హర్యాణా, ఢిల్లీలో నిర్వహించిన టోర్నమెంట్స్‌లోనూ శరణ్య ర్యాంకులు సాధించింది. ఆర్చరీలో పలు పతకాలు సాధించిన శరణ్యను తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు, డైరెక్టర్లు ఎస్ సాయిరాజు, పి శ్రీనివాసవర్మ, జి సురేష్‌బాబు తదితరులు అభినందించారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. దీనిపై మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వై.మంగయ్య తెలిపారు. వివరాల ప్రకారం జనవరి 31న తాడువాయి సెంటర్‌లో అప్పలరాజుగూడెంకు చెందిన గన్నిన వీరవెంకట కృష్టారావు(65) రోడ్డుపై గాయాలతో పడి ఉండటాన్ని అటుగా వెళుతున్న నారి నాగరాజు అనే వ్యక్తి గమనించాడు. వెంటనే కృష్టారావు కుమారుడు గన్నిన సురేంద్రప్రసాద్‌కు సమాచారం అందించడంతో క్షతగాత్రుడ్ని జంగారెడ్డిగూడెం ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కృష్టారావు మృతిచెందాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయపడ్డ తన తండ్రి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సురేంద్ర ప్రసాద్ తెలిపారు. కాగా ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం, సురేంద్ర ప్రసాద్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

బంగారం అక్రమ రవాణా కేసులో 10 మంది అరెస్ట్



భీమవరంలో విలేకర్ల సమావేశంలో పట్టుబడ్డ బంగారాన్ని చూపుతున్న ఎస్పీ రవిప్రకాష్

భీమవరం: భీమవరంలో బంగారం అక్రమ రవాణా చేస్తున్న 10 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి 6 కిలోల బంగారం, రూ.49,970 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ యు రవిప్రకాష్ చెప్పారు. గురువారం టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ బండారు శ్రీనాథ్, సీఐ జి శ్రీనివాస్‌తో కలసి వెల్లడించారు. బంగారం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో టూటౌన్ ఎస్సై ఎ.శ్రీనివాస్ తన సిబ్బందితో దాడిచేసి టౌన్ రైల్వేస్టేషన్ రోడ్డులో నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. పట్టుబడిన వారిలో తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన చిలకల సాయికిరణ్, చిలకల అరవింద్, బాక్కా వీరసాయి, రాజమహేంద్రవరానికి చెందిన కోళ్ళ వెంకట కాంతారావు, వంకా వెంకటేష్, గూన వీర వెంకట రమణ, దాసరి గణేష్, గొడ్డు పైడిరాజు, అవిడి హేమంత్ వినయ్, బండి వాసు ఉన్నారన్నారు. వీరంతా రైలులో నెల్లూరు జిల్లా గూడూరు నుంచి రాజమహేంద్రవరం బంగారం అక్రమ రవాణా చేస్తున్నారని చెప్పారు. అయితే రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో చెకింగ్ ఎక్కువగా ఉంటుందనే భయంతో భీమవరం టౌన్ రైల్వే స్టేషన్లో రైలు దిగి రోడ్డు మార్గంలో వెళ్లడానికి ప్రయత్నించగా తమ సిబ్బంది వలపన్ని పట్టుకున్నట్లు ఎస్పీ రవిప్రకాష్ వివరించారు. నిందితులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుళ్లు సూర్యనారాయణ, సత్యన్నారాయణ, వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, నరసింహ, ప్రసాద్, కృష్ణ ప్రసాద్‌లను ఎస్పీ అభినందించారు.

స్థలదాతలకు సత్కారం



స్థలదాతలను సత్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: రూరల్ బ్యాంక్ గోడౌన్ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందజేసిన దాతలను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సత్కరించారు. మండలంలోని చినకాపవరం గ్రామంలో రూ.80 లక్షల విలువైన 12 సెంట్ల భూమిని స్వర్గీయ కవి సుబ్బారావు, భార్య లక్ష్మీ నరసమ్మల జ్ఞాపకార్థం వారి కోడలు కవి సత్యవతి, మనవడు, మనవరాలు కవి వెంకటేశ్వరరావు, వెంకట నాగలక్ష్మీ ఐదేళ్ల క్రితం విరాళంగా అందజేశారు. ప్రస్తుతం ఈ భూమిలో రైతు భరోసా కేంద్రం, రూరల్ బ్యాంక్ గోడౌన్ నిర్మాణం చేపట్టి రైతులకు సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా సత్యవతి, వెంకట నాగలక్ష్మీలను పీవీఎల్ నర్సింహారాజు బుధవారం ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ భూముల విలువ విపరీతంగా పెరిగిన ఈ రోజుల్లో స్థలం విరాళంగా ఇవ్వడం అభినందనీయమని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చింతలపూడి: ఫాతిమాపురం గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. విస్సన్నపేట మండలం, సూరంపాలెం గ్రామానికి చెందిన మౌనిక(34) అనే మహిళ ద్విచక్రవాహనంపై వెనుక కూర్చొని వస్తుండగా వాహనం గోతిలో పడి ఆమె క్రింద పడిపోయింది. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న ట్రాక్టర్ ట్రక్కు ఆమె మీదనుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలపాలైంది. స్థానికులు బాధితురాలిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు, ఎస్సై కుటుంబరావు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్



SERVICES

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ 81252 89766, 73966 71666 [R-6587]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338 [G-824549]

BUSINESS OFFER

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్‌ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9773917835. [T-1261198]



■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233769]

■ డైరెక్ట్ జాబ్ జీతం: 18-30 వేల వరకు, ఫ్రీ రూం+భోజనం ఇచ్చి మహిళలు/పురుషులకు జాబ్స్. ఏజెంట్లు కావలెను. (1 మనిషికి 5000/- కమీషన్). ఫోన్: 8886733005. [HA-10848]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K. ఫోన్: 9160900024/9640400073. [HA-1168]

■ శ్రీపాండురంగ మెగా ఐస్ క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాప్)లో ప.గో.జిల్లా, పాలకొల్లు A.P. లో పనికి హెల్పర్స్ యువకులు కావలెను. జీతం+వసతి+ భోజనం+టిఫిన్+టీ ఫ్రీ. ఫోన్: 9846621376. [HA-1167]

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ+జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52838, 63010 53690 [B-1203971]

■ బాలాజీ గ్రూప్ (A.P., T.S & న్యూ ఢిల్లీ నెం-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల,పేషెంట్ల సేవకు, ఇంటి /వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9553461177 / 9505701122. [H-787787]

■ తణుకు పరిసర ప్రాంతల వారికి ప్రాధాన్యత: షోరూం మేనేజర్లు కావలెను.(పురుషులు) 2సం॥ అనుభవం ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్ ట్రైనింగ్ తరువాత ఇవ్వబడును. ఒక సం॥ అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ (MS Office, MS Excel) కావలెను జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును. సంప్ర: 98495 62666, 96031 37879 [P-779470]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ముప్పు

రైల్వే గేటు మధ్యలో మొరాయించిన ట్రాక్టర్



ఉంగుటూరు రైల్వేగేటులో నిలిచిపోయిన ట్రాక్టరు

ఉంగుటూరు: రైల్వే గేటు మధ్యలో ట్రాక్టర్ మొరాయించింది. ఈలోగా అటుగా వస్తున్న తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను రైల్వే సిబ్బంది అప్రమత్తం చేయడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాల ప్రకారం తాడిపట్టెలు లోడుతో ఓ ట్రాక్టర్ గురువారం సాయంత్రం ఉంగుటూరు నుంచి నీలాద్రిపురం వైపు వెళుతోంది. సరిగ్గా ఉంగుటూరు రైల్వేగేటులోని రైలు పట్టాల మీదకు వచ్చేసరికి ట్రాక్‌పై రాళ్లు లేచి ఉండడంతో ట్రాక్టర్ ముందుకు వెళ్లలేదు. సరిగ్గా అదే సమయంలో తిరుపతి ఎక్స్‌ప్రెస్ వస్తోంది. వెంటనే రైల్వేగేట్‌మెన్ ద్వారా చేబ్రోలు స్టేషన్ మాస్టారు రైలు డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో ఉంగుటూరు స్టేషన్‌లో కొద్దిసేపు రైలును నిలిపివేశారు. సాయంత్రం 6.29 నుంచి 6.39 వరకు రైలు ఆగిపోయింది. అనంతరం ట్రాక్టరును ప్రజలు రైలు పట్టాల మధ్య నుంచి బయటకు గెంటిన తర్వాత పది నిమిషాల ఆలస్యంగా తిరుపతి ఎక్స్‌ప్రెస్ బయలుదేరింది. కాగా రైలు పట్టాల మీద ట్రాక్టర్ మొరాయించడం, ఈలోగా రైలు రావడంతో గేటు వద్ద ఉన్న స్థానికులు భయాందోళన చెందారు. ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

భార్యను తీసుకొచ్చేందుకు వెళ్లి..



మృతుడు పంతగాని రాయప్ప

భీమడోలు: పుట్టింటికి వెళ్లిన భార్యను తీసుకువచ్చేందుకు వెళ్లిన ఓ వ్యక్తి బైక్ అదుపు తప్పి మృతి చెందాడు. వివరాల ప్రకారం ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెంకు చెందిన పంతగాని రాయప్ప(40) దెందులూరు మండలం గండేవారిగూడెంలో పుట్టింటిలో ఉన్న తన భార్యను తీసుకువడానికి గురువారం తిరుమలంపాలెం నుంచి పల్సర్ బైక్‌పై బయలుదేరాడు. మార్గమధ్యమైన పోలసానిపల్లి డంపింగ్ యార్డ్ వద్దకు వచ్చేసరికి అనారోగ్యానికి గురై బైక్ ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లోకి దూసుకెళ్లి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు గుర్తించి భీమడోలు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడ్ని 108 అంబులెన్స్‌లో ఏలూరు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భీమడోలు ఎస్సై వై.సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్.రమణ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.99086 11188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1. **శ్రీమతి పెరుమాళ్ళ అలివేలు మంగ తాయారు,** భర్త : సత్య వరప్రసాదరావు, డోర్ నెం.2-9, కాపుల పేట, ఎస్‌బిఐ ఏటిఎమ్ ఎదురుగా, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా - 534199. 2. **శ్రీమతి బోండా రంజిత,** భర్త : ఫణి కుమార్, డోర్ నెం.2-9, కాపుల పేట, ఎస్‌బిఐ ఏటిఎమ్ ఎదురుగా, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా - 534199. 3. **శ్రీ పెరుమాళ్ళ ఫణి కుమార్,** తండ్రి : సత్య వరప్రసాదరావు, డోర్ నెం.2-9, కాపుల పేట, ఎస్‌బిఐ ఏటిఎమ్ ఎదురుగా, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా - 534199.

డిమాండ్ నోటీసు తేది : 19-04-2023 బకాయి మొత్తం: తేది.30-03-2023 నాటికి రూ.82,73,908/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (ఏవైనా జమలు ఉన్నచో తీసివేయబడను).

షెడ్యూల్ ఆస్తుల వివరములు:

పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి ఎస్ఆర్‌ఓ మరియు ఉండి మండలం, ఉండి గ్రామ ఆర్.ఎస్.నెం.699/3ఏ1 లోని 227.5 చ॥గ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలంలో కొత్తగా నిర్మించిన డి.నెం.10-116(బి)తో గల భవనం యావత్తు ఆస్తి శ్రీమతి పెరుమాళ్ళ అలివేలు మంగ తాయారు, శ్రీమతి బోండా రంజిత & శ్రీ పెరుమాళ్ళ ఫణి కుమార్ గార్లకు చెందినది.(రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.141/2019, తేది.21.01.2019 ప్రకారం). హద్దులు : తూర్పు : వీరమల్లు నరసింహ స్వామి గారి స్థలం, పడమర : లేన్, దక్షిణం : మెయిన్ రోడ్డు, ఉత్తరం : మెయిన్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.69,70,000/-	ధరావత్తు : రూ.6,97,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 21-02-2024	సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు	

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:02-02-2024 నుండి 20-02-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక -1 : ఆస్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో అది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 01-02-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వైద్యసేవల్లో తణుకు ఆస్పత్రి టాప్

- ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవల్లో..
- ఆస్పత్రికి రూ. 8.50 లక్షలు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకం..
- జిల్లా ఆస్పత్రుల కేటగిరీలో దక్కిన ఈ గౌరవం..
- మంత్రి కారుమూరి అభినందనలు


తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఓపీ నమోదు చేసుకుంటున్న ప్రజానీకం

తణుకు అర్బన్: తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలకు సంబంధించి కేంద ప్రభుత్వ ప్రోత్సాహకంతోపాటు రాష్ట్రంలోనే తణుకు ఆస్పత్రి నంబరు 1 స్థానంలో నిలబడింది. దీంతో ఆస్పత్రి కీర్తి ప్రతిష్ట రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగుతోంది. రోగులకు అందుతున్న డిజిటల్ సేవలకుగాను రూ. 8.50 లక్షలు ప్రోత్సాహక నగదు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ బ్యాంకు ఖాతాకు జమకానుంది. ఆ సొమ్మును ఆస్పత్రి అభివృద్ధికి ఖర్చు చేసుకోవచ్చని వైద్యాధికారులు చెబుతున్నారు.

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా..

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) పేరుతో కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు ఆస్పత్రుల్లో వైద్యసిబ్బంది ఓపీ విభాగాల్లో రోగి ఆధార్ నంబరును స్కానింగ్ షేర్ ద్వారా అభ అనే యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. రోగి వివరాలు, ఆస్పత్రి వివరాలు మ్యాపింగ్ చేయడం ద్వారా రోగి మొబైల్‌కు ఒక ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని ఎంటర్ చేసిన అనంతరం హెల్త్ ఐడీతోపాటు టోకెన్ నంబరు వస్తుంది. సదరు టోకెన్ నంబరుతో ఓపీ రిసీట్ కౌంటర్‌లో అందచేస్తున్నారు. రోగికి వైద్యసేవల అనంతరం సదరు వైద్య పరీక్షల తాలుకా రిపోర్టులను సైతం ఆ యాప్‌లో పొందుపరుస్తారు. దీంతో రోగి ఏ ప్రభుత్వ ఆస్పత్రికైనా వెళ్లి తన హెల్త్ ఐడీ ద్వారా గతంలో ఏ చికిత్స అందింది, ఏ మందులు వాడారనే విషయాలు సైతం యాప్‌లో పొందుపరచబడి ఉంటాయి. భవిష్యత్తులో అన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఈ విధానం అమల్లోకి రానున్నట్లుగా వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ సేవలకుగాను రోగి యాప్ ద్వారా వైద్యుడికి వద్దకు వెళ్లినందుకు ఆస్పత్రికి రూ. 20లు, అదే రోగి ఇన్‌పేషెంట్‌గా వైద్యం పొందితే మరొక రూ. 20లు చొప్పున ఆస్పత్రికి నగదు ప్రోత్సాహం కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ తరహాలో గతేడాది మే నెల నుంచి డిశంబరు వరకు తీసిన గణాంకాల ప్రకారం తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రికి రూ. 8.50 లక్షలు నగదు అందనుంది. ఈ పద్ధతి ద్వారా రోగి ఇంటినుంచే తన ఓపీ టోకెన్‌ను పొందే అవకాశం కూడా ఉంది. దీంతో రోగి సమయం వృధా కాకుండా సత్వర సేవలు పొందే అవకాశం ఏర్పడింది.

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఆస్పత్రులన్నింటినీ దాటి..

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్ర ఆస్పత్రులన్నింటినీ వెనక్కినెట్టి తణుకు జిల్లా ఆస్పత్రి మొదటి స్థానంలో నిలవడాన్ని ఇటు ఆస్పత్రి వైద్యవర్గాలతోపాటు ప్రజానీకం సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఆస్పత్రికి సుమారుగా 500 మంది రోగులు ఓపీ విభాగానికి వస్తుండగా వారిలో 300ల నుంచి 400ల వరకు ఈ పద్ధతిలో ఓపీ చేస్తుండగా స్మార్ట్‌ఫోన్‌లేని వారిలో కొందరికి వైద్యసిబ్బంది తమ మొబైల్స్ ఉపయోగించి ఈ సేవలు అందిస్తున్నారు. దీంతో ఆస్పత్రికి చికిత్స కోసం ఎప్పుడు వచ్చినా తమ హెల్త్ ఐడీ నంబరు ద్వారా త్వరితగతిన వైద్యసేవలు పొందే వెసులుబాటు కలిగింది. ఈ సేవలను గుర్తించి ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా తణుకు ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెలగల అరుణకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అవార్డు అందజేశారు.


భీమవరంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి నుంచి అవార్డు అందుకున్న జిల్లా కేంద్ర ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ (ఫైల్)

మంత్రి కారుమూరి అభినందనలు..

జిల్లా నలుమూలల నుంచి తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రికి వచ్చే పేద, దిగువ మధ్యతరగతి రోగులకు నాణ్యమైన సత్వర సేవలందించడంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ ముందు వరసలో ఉంటారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో తణుకు ఆస్పత్రికి కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకం అందడం కూడా నాకు చాలా గౌరవంగా బావిస్తున్నాను. వైద్యవర్గాలందరూ తమ విధి నిర్వహణలో స్వేచ్ఛగా తమ పనిచేసుకునే వెసులుబాటు కల్పించాను. ఈ గౌరవం దక్కేందుకు కృషిచేసిన ఆస్పత్రి వైద్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

రూ. 8.50 లక్షలు మంజూరైంది



ఏబీడీఎం ద్వారా ఓపీ విభాగంలో అభ యాప్‌లో రోగి వివరాలను పొందుపరచి వైద్యసేవలందించే క్రమంలో తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రికి రోగికి రూ. 20లు చొప్పున కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ సేవలకుగాను ఇప్పటికే నాకు కలెక్టర్ పి.ప్రశాంతి నుంచి అవార్డు సైతం అందింది. ఆస్పత్రి సైక్రియాటిస్ట్ డాక్టర్ సాయిబాలాజీ, హెడ్ నర్సు పార్వతితోపాటు వైద్యవర్గాలంతా అందించిన సేవలకు ఈ గౌరవం దక్కింది. – డాక్టర్ వెలగల అరుణ, తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్

నంబరు 1గా నిలవడం సంతోషంగా ఉంది



ఏబీడీఎం ద్వారా వైద్యసేవలు అందించినందుకుగాను తణుకు జిల్లా కేంద్రఆస్పత్రి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం సంతోషంగా ఉంది. తణుకు ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది ఎటువంటి సేవలైనా చురుకుగా చేసే పరిస్థితి ఉంది. ఆస్పత్రి అభివృద్ధి కమిటీకి జమయ్యే రూ. 8.50 లక్షలతో మంత్రి కారుమూరి సూచనల మేరకు ఆస్పత్రికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం. – డాక్టర్ దాట్ల సుందరరామరాజు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు

డిజిటల్ ఓపీ విధానం బాగుంది



తణుకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డిజిటల్ సేవల్లో భాగంగా ఓపీ చీటీని యాప్ ద్వారా పొందడం చాలా బాగుంది. గతంలో ఒకసారి నా వివరాలు ఆస్పత్రి వైద్యసిబ్బంది యాప్‌లో పొందుపరచడంతో నేను రెండోసారి ఆస్పత్రికి వెళ్లిన సందర్భంలో నా వివరాలన్నీ కంప్యూటర్‌లో నిక్షిప్తమై ఉండడంతో వైద్యసేవలు అందుకోవడం సులువైంది. – గుర్రాల పోసిరత్నం, వేల్పూరు

ఇంటి నుంచే ఓపీ పొందవచ్చు



తణుకు ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డిజిటల్ వైద్యసేవలతో ఓపీ చీటీ పొందే పద్ధతి బాగుంది. ముందుగానే ప్లేస్టోర్‌లో ఉన్న అభ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా ఆస్పత్రిలో పెట్టిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి లాగిన్ అయ్యాను. ఈ విధానంలో ఇంటి నుంచే ఓపీ పొందే పరిస్థితి అందుబాటులోకి వచ్చింది. – కాయల సాయి వెంకట గౌతమ్, పాలంగి

క్లుప్తంగా

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం


ఆర్టీసీ డ్రైవర్లను సత్కరిస్తున్న నన్నయ్య యూనివర్శిటీ సిబ్బంది

తాడేపల్లిగూడెం (టీఓసీ): సురక్షితంగా గమ్యస్థానాలకు చేరతామనే భరోసాను ఆర్టీసీ సంస్థ ప్రయాణీకులకు కల్పిస్తుందని తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణమూర్తి తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని నన్నయ్య యూనివర్శిటీలో గురువారం డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. యూనివర్శిటీ ప్రిన్సిపల్ టి.అశోక్ మాట్లాడుతూ సురక్షితంగా విద్యార్థులను ప్రతి రోజు యూనివర్శిటీకి తీసుకువస్తున్న డ్రైవర్లును అభినందించారు. ఆర్టీసీ డ్రైవర్లు సంస్థకు రథచక్రాలని కొనియాడారు. ఈ సందర్భంగా జి.రాజాబాబు, ఎస్‌జే హుస్సేన్, జి.వినయ్ కుమార్, ఎస్.వీరన్న, వైవీఎస్ గణేష్, పి.శ్రీనివాస్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సెక్రటరీ ఎ.రవికుమార్, బాబు, యూనివర్శిటీ అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మోదుగ గుంటలో నెల్లిమర్ల అమరవీరుల వర్ధంతి


మాట్లాడుతున్న ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దానవరప్రసాద్

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మోదుగ గుంట గ్రామంలో గురువారం నెల్లిమర్ల అమరవీరుల వర్ధంతి జాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దానవరప్రసాద్ మాట్లాడుతూ వందేళ్ల భారత కార్మికవర్గం వీరోచితంగా పోరాడి సాధించుకున్న హక్కులపై మోదీ ప్రభుత్వం తీవ్రమైన దాడి చేస్తుందన్నారు. నెల్లిమర్ల అమరవీరుల స్ఫూర్తితో సమరశీల పోరాటానికి కార్మికవర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, అంగర రాంబాబు, శ్రీను, మణికంఠ, జన్నయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

'గూడెం' రూరల్ ఎస్‌ఐగా సురేష్

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం రూరల్ ఎస్‌ఐగా పి.సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్‌ఐగా పని చేసిన బి.రాజు భీమవరం రూరల్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. రాజానగరం ఎస్‌ఐగా పనిచేస్తున్న సురేష్ ఆయన స్థానంలో నియమితులయ్యారు.

వేగవంతంగా ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్


సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేస్తున్న సిబ్బంది

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని అన్ని సచివాలయాల్లోనూ గురువారం నుంచి ఇంటి స్థల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. మండలంలో మొత్తం 1594 మంది లబ్ధిదారులకు ఇంటి స్థల పట్టాలను అందజేశారు. వీటన్నింటిని రిజిస్ట్రేషన్ చేసి, పట్టాలు అందించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. దీనిలో భాగంగా ఆన్‌లైన్‌లో పొందుపర్చిన నిర్దేశిత ఫార్మాట్‌లో వివరాలు నమోదు, పట్టాల రిజిస్ట్రేషన్ శరవేగంగా జరుగుతుంది.

80 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి


వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలో ఫిబ్రవరి నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీ కార్యక్రమం 80 శాతం పూర్తయింది. మొత్తం 12వేల 864మంది పింఛన్లకు గాను 10వేల 292 పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ గురువారం తెలిపారు. తద్వారా మూడు కోట్ల 75లక్షల మేర పింఛన్ల రూపంలో పంపిణీ చేశామన్నారు. మిగిలిన వాటిని త్వరితగతిన పంపిణీ చేస్తామన్నారు.

డీహెచ్‌పీఎస్ డైరీ ఆవిష్కరణ

తాడేపల్లిగూడెం (టీఓసీ): జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ముద్రించిన 2024 డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రాష్ట్ర డైరీని గురువారం పట్టణంలో తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కంకట రత్నకుమార్, రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ద్వారంపూడి వేణుగోపాల రెడ్డి, కావాడి శివ, జోగేంద్ర పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

తణుకు టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకట రెడ్డి చెప్పారు. గురువారం తణుకు పట్టణంలోని నరేంద్ర సెంటర్, హైడిప్రుల్లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు బీజేపీ పట్టణ అధ్యక్షుడు పీ అవినాష్ కాంత్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కె కిరణ్మయి, పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు గంటా లక్ష్మీ, రేపాక రామారావు, బీ నాగరాజు, తణుకు విస్తారక్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేడు ముద్దాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

తణుకు టౌన్: ఈనెల 2వ తేదీన తణుకు రూరల్ మండలం ముద్దాపురం గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ముద్దాపురం గ్రామంలోని విలేజ్ క్లీనిక్ వద్ద నిర్వహించే ఈ శిబిరంలో వైద్యులు ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మండల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): టూ టౌన్‌లో 11 కేవీ పడాల ఫీడర్‌కు సంబంధించి విద్యుత్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 2వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు వెల్లడించారు. పడాల, పడాల గరువు, ముత్యాలంభ పురంలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అదే విధంగా 11 కేవీ కొబ్బరితోట ఫీడర్‌కు సంబంధించి సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల వరకు ఒక గంట పాటు కొబ్బరితోట, యాగర్లపల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆడపిల్లల్ని చదివించాలి


ఎల్.అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రం వద్ద మొక్కలు నాటుతున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: తల్లిదండ్రులు తమ ఆడపిల్లల్ని చదివించాలని తాడేపల్లిగూడెం సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న కోరారు. భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమం గురువారం మండలంలోని ఎల్.అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ నీలపాల రామన్న మాట్లాడుతూ ఆడపిల్లల్ని చదివించడం ద్వారా కుటుంబంలో అక్షరాస్యత పెరుగుతుందన్నారు. అలాగే బాలికలకు 18 ఏళ్లు దాటే వరకు వివాహాలు చేయరాదన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్తేరు రాణి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్తపల్లి ప్రసాద్, ఏఎన్ఎం గంగాదేవి, ఎంపీహెచ్‌డబ్ల్యు దాసి ప్రియాంక, అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, హెల్పర్ విజయ కుమారి, తల్లులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కృష్ణాయపాలెం-2 సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద గురువారం భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకుంటే కుటుంబానికి వెలుగునిస్తారన్నారు. అనంతరం బాలిక విద్య, లింగ వివక్ష, పోషకాహారం, వివాహ వయస్సు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక


వాకా రామచంద్రరావు


జుత్తిగ నరసింహమూర్తి

తణుకు: ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా వాకా రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా జుత్తిగ నరసింహమూర్తి ఎన్నికయ్యారు. తణుకులో ఈనెల 30, 31 తేదీల్లో నిర్వహించిన గీత కార్మిక సంఘం రాష్ట్ర 15వ మహాసభల్లో భాగంగా వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా కామన మునిస్వామి, యర్రా దేవుడు, (అనకాపల్లి జిల్లా), యామినేని స్టాలిన్ (గుంటూరు జిల్లా), సిమా అప్పారావు (విజయనగరం జిల్లా), సహాయ కార్యదర్శిలుగా బత్తిన నాగేశ్వరరావు, బొక్కా చంటి, మరో 16 మందితో నూతన కమిటీను మహాసభల్లో ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో వృత్తి రక్షణకు ప్రభుత్వం సమగ్రమైన చట్టం చేయాలని, గీత వృత్తిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన, వికలాంగులైన వారికి ఎక్స్‌గ్రేషియా 30 రోజుల్లో ప్రభుత్వం అందించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారం ప్రమాదశాత్తు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షలు ఇవ్వాలని, చెట్లకు మార్కింగ్ విధానాన్ని అమలు చేయాలని, పెన్షన్ రూ. 5 వేలు, గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మహాసభ తీర్మానించించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వాకా రామచంద్రరరావు తెలిపారు.

బీసీ బహిరంగ సభ జయప్రదం చేయండి


బీసీ బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘ నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్: పెదతాడేపల్లి గ్రామంలో ఈ నెల 11వ తేదిన జరగనున్న బీసీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని మారంపల్లి, ఆరుళ్ళ, నందమూరు, జగన్నాథపురం, నవాబుపాలెం గ్రామాల్లో గురువారం బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి76 ఏళ్లు అయినా బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదన్నారు. భావితరాల భవిష్యత్ కోసం తమ పోరాటంలో భాగంగా జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా జనం తరలిరావాలని పిలుపునిచ్చారు. వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గొర్రెలశ్రీనివాస్, రాష్ట్ర బీసీ నాయకులు అడ్డాల నరసింహారావు, మల్లుల విజయ్, బీసీ మహిళ నాయకురాలు ముద్రగడ లలితకుమారి, లక్కోజు సుజాత, పట్నాల శంకరరావు, గుమ్ములూరి శ్రీహరి, కట్టా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన జేఈఈ మెయిన్స్


జేఈఈ మెయిన్స్ పరీక్ష కోసం హాజరైన అభ్యర్థులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): గత నాలుగు రోజులుగా జరుగుతున్న జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిసాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఉదయం, సాయంత్రం రెండు షిఫ్టుల్లో జరిగిన పరీక్షలకు 219 మంది అభ్యర్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రత్నాకర్ రావు చెప్పారు. పరీక్షా కేంద్రం కోఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్స్ అడ్మిన్ కొల్లా సురేష్, టీసీఎస్ సంస్థ ప్రతినిధులు పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.

మంచి చేసిన వారిని మరిచిపోవద్దు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : మీకు మంచి చేసిన వారిని మరిచిపోవద్దని, మీకు మళ్లీమళ్లీ మంచి కావాలనుకుంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని ఉపముఖ్యమంత్రి, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక 35వవార్డు రూపానగర్ కాలనీలో సకల జన సమ్మేళన యాత్రను బుధవారం నిర్వహించారు. స్థానికులు తమ ప్రాంతంలో మంచినీరు సక్రమంగా రావడంలేదని మంత్రికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ స్పందిస్తూ అధికారులను సమాయత్తం చేశారు. అనంతరం ప్రజల ఉద్దేశించి మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగేందుకు వైకాపాకు మళ్లీ పట్టం కట్టాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థిక లబ్ధి పొందిందన్నారు. మహిళల ఖాతాలలో నేరుగా లక్షలాది రూపాయలు జమ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. తాడేపల్లిగూడెంలో తెర మరుగైన కొందరు మళ్లీ తిరిగి తెరపైకి వస్తున్నారని, ప్రశాంతంగా ఉండే పట్టణంలో అశాంతి, అలజడులు సృష్టించాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అలాంటి వారిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమం, శాంతిభద్రతలు కోసం తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి తనను మళ్లీ గెలిపించాలని మంత్రి కొట్టు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 34,35 వార్డుల్లో విస్తరించి ఉన్న హౌసింగ్ బోర్డు, రూపా నగర్ తదితర ప్రాంతాల్లో కాలినడకన సకల జన సమ్మేళన యాత్ర నిర్వహిస్తూ దారి పొడవునా ప్రజలను పలకరిస్తూ వారితో మమేకమై మంత్రి కొట్టు ముందుకు సాగారు.

ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయనకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, గుండుబోగుల నాగు, కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కరరావు, మానికొండ వెంకటేశ్వరరావు, తాతా శ్రీనివాసరావు, బొద్దాని శ్రీనివాస్, రామిరెడ్డి రామారెడ్డి, యజ్జల రాంబాబు, సంపతరావు కృష్ణారావు, రామకృష్ణ, అశోక్, దింటకుర్తి లీలావతి, గురజాడ బ్రహ్మాజీ, తాళ్ళ ప్రసాద్, సంకు హైమావతి, తాడిపర్తి రజిని, గమిడి కుమారి, పసుమర్తి కుమారి, యల్లావర్జుల భాగ్యశ్రీదేవి, బొగడపాటి సత్యవతి, నారపరెడ్డి చందన తదితరులు పాల్గొన్నారు.

నాడు టెన్షన్.. నేడు ఠంచన్


టీడీపి హయాంలో పింఛన్ పొందేందుకు వృద్ధుల పాట్లు (ఫైల్)

తాడేపల్లిగూడెం: ఇచ్చేది కొద్దిపాటి పింఛన్. దానికోసం ఐదారు నెలల బకాయిలు. ఒక నెల ఫించన్ అయినా ఇస్తారేమోనని నడుంవంగిన పండుటాకులు పింఛన్ పంపిణీ కోసం కేటాయించిన ఉద్యోగి వచ్చే వరకు ఎదురుచూస్తుంటారు. తీరా వచ్చాక వేలిముద్రలు అరిగిపోయాయి. ఐరిష్ తీసుకోవాలని కాసేపు. ఇది కూడా మ్యాచ్ కావడంలేదు. పింఛన్ ఇచ్చే వ్యక్తి కళ్లు (ఐరిష్) తీసుకొని ఇస్తారు. ఆఫీస్‌కు రేపు రమ్మని ముసలి వాళ్లు అని కూడా చూడకుండా వెనక్కి పంపే పరిస్థితి ఉండేది తెలుగుదేశం పార్టీ హయాంలో... దృశ్యం మారింది. పింఛన్ కోసం టెన్షనా ఛాన్సేలేదు. ప్రతినెలా ఒకటవ తేదీన పింఛన్ దారులకు ఠంచన్‌గా పింఛన్ అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయాన్ని నూటికి నూరుశాతం నెరవేర్చడంలో వలంటీర్ల పాత్ర కీలకం. దీనిలో భాగంగానే ఫిబ్రవరి నెల 1వ తేదీన వలంటీర్లు వేకుజామునే పింఛన్‌లు తీసుకుని లబ్ధిదారులకు అందించడంలో ప్రతినెలా నూటికి నూరుశాతం ఖచ్చితత్వంతో పనిచేస్తున్నారు. ఒకటో తేదీ వచ్చిదంటే చాలు ఠంచన్‌గా ఉదయం తలుపుతట్టి మూడువేల రూపాయలు చేతిలో పెట్టాల్సిందే. పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన బయ్యన ఆంజనేయులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయినా కూడా ఆ వార్డులోని వలంటీర్ దంగేటి సాయికృష్ణ గురువారం ఆస్పత్రికి వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు. అలాగే వలంటీర్ సాయికృష్ణ చేస్తున్న సేవలపై స్థానికులు తదితరులు అభినందించారు.


గాయపడిన వృద్ధునికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ దంగేటి సాయికృష్ణ

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఏపీ సీఎం కేబినేట్‌లో అమోదం చేసి కేంద్రానికి పంపించడం శుభ సూచికమని, కేంద్రం కూడా పార్లమెంట్‌లో బిల్లు అమోదించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు డిమాండ్ చేశారు. పెంటపాడులోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సమస్యలు, పలు డిమాండ్లును పరిష్కరించాలని కోరుతూ గురువారం ఒక రోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ ప్రయివేట్ రంగంలో ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అంబేద్కర్ ఫొటోను కరన్సీనోట్లుపై ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో నాయకులు దాసి అనిల్ కుమార్, తాడేపల్లి ప్రేమ కుమార్, దేవబత్తుల బాబీ, టి.ఈశ్వరరావు, కె.రాజారావు, పి.బాలకృష్ణ, జే.సుధామ, మానుకొండ శ్రీనుబాబు, కె.రత్నరాజు, పి.పుష్పరాజు, అబ్రహం, రమణ, శ్రీనివాస్, ప్రీబాబు, రెడ్డి సూరిబాబు, జయబాబు, రాజేష్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పురపాలక సంఘం అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆదేశాలు మేరకు, మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పర్యవేక్షణలో గురువారం 12వ వార్డులో స్పెషల్ డ్రైవ్ జరిగింది. కల్వర్టులపై రాళ్లను తొలగించి డ్రైయిన్‌ల్లో అడ్డంకిలను తొలగించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ ఎన్‌వీ శ్రీమన్నారాయణ, అధికారులు, పురపాలక సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం: 90102 23729, 90100 68395, 63097 62918
తణుకు: 90108 43311, 90100 51493
Office mail : tpgadvt@gmail.com